## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు



మెదక్ మున్సిపాలిటీ, జనవరి 13: మెదక్ జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. సంస్కృతి, సంప్రదాయలకు అత్యంత విలువ ఇచ్చే సంక్రాంతి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలి.

**- పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్**

## రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలి

**- బీఆర్ఎస్ మెదక్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు**



మెదక్ మున్సిపాలిటీ, జనవరి 13: రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా రూ.15 వేలు చెల్లించాలని బీఆర్ఎస్ మెదక్ పట్టణ అధ్యక్షుడు మామిళ్ల ఆంజనేయులు సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే ఒక సంవత్సరం రైతు భరోసాను ఎగ్గొట్టిన కేవలం రూ.12 వేలు ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి హామీలన్నింటినీ తుంగలో తొక్కిందన్నారు.

## సపాయి కార్మికులకు దుపట్లు పంపిణీ



చేగుంట, జనవరి 13: చేగుంటలోని సపాయి కార్మికులకు జిల్లా వాలీబాల్ ఆసోసియేషన్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి, ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి సోమవారం దుపట్లు అందజేశారు.

## బాధిత కుటుంబానికి కంఠారెడ్డి ఆర్థిక సాయం



నిజాంపేట, జనవరి 13: మండలంలోని బచ్చురాజ్‌పల్లి గ్రామానికి చెందిన కసిన్యానాయక్(69) నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సోమవారం స్థానిక నాయకుడు నరేందర్‌నాయక్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, రాజు, శ్రీను, ఆంజనేయులు, అంజాగౌడ్, మల్లయ్య, రమేశ్, జైపాల్, విఠల్, రవి, రాజు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ ఆర్థికసాయం



శివ్వంపేట, జనవరి 13: మండలంలోని సీతారాంపూర్‌తండాలో ఇటీవల లచ్చిరాం మృతిచెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ పద్మావెంకటేశ్, సీతారాంతండా, గ్రామకమిటీ అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, మహేందర్, విజయ్, అజయ్, బాబుమోహన్, రాంసింగ్, సక్రునాయక్, వెంకటేశ్ ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ప్లాస్టిక్ పరిశ్రమ దగ్ధం



షాక్ సర్క్యూట్‌తో దగ్ధమైన ప్లాస్టిక్ పరిశ్రమ మిషనరీ

వెల్దుర్తి, జనవరి 13: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి ప్లాస్టిక్ పరిశ్రమ దగ్ధమైన ఘటన మండలంలోని కుకునూర్ గ్రామ శివారులో ఆదివారం రాత్రి జరిగింది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి- నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన సాయి సంతోషి రేణుకా ఇండస్ట్రీస్ ఉంది. ఇందులో పీవీసీ ప్లాస్టిక్ పైపులు, ఫిట్టింగ్‌లు తయారు చేసి, దుకాణాలకు సరఫరా చేస్తుంటారు. ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకుని పరిశ్రమ దగ్ధమైంది. ఇది గమనించిన గ్రామస్తులు ఫైరింజన్‌కు సమాచారం ఇచ్చారు. నర్సాపూర్ నుంచి వచ్చిన ఫైరింజన్ మంటలు ఆర్పేసింది. అప్పటికే పరిశ్రమలోని యంత్రాలు, ప్లాస్టిక్ పైపులు, రెండు బైక్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

## ఆటోను ఢీకొట్టిన బొలెరో.. ఒకరికి గాయాలు

వెల్దుర్తి, జనవరి 13: ఆటోను వెనక నుంచి అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన మాసాయిపేట మండలం బొమ్మారం చౌరస్తా సమీపంలోని 44వ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాసాయిపేట మండలం చెట్లతిమ్మాయిపల్లికి చెందిన పొన్న నాగరాజు తన ఆటోలో బైక్‌ను తీసుకుని తూప్రాన్‌కు వస్తున్నాడు. నిర్మల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న బొలెరో వెనుక నుంచి అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటో రోడ్డు కిందకు పల్టీ కొట్టింది. ఆటో డ్రైవర్ నాగరాజు ఎడమ కాలు విరగింది. దీంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన పలువురు నాగరాజును మరో ఆటోలో తూప్రాన్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణమి పూజలు



బగలాముఖి శక్తిపీఠంలో పూజలు

శివ్వంపేట, జనవరి 13: బగలాముఖి శక్తిపీఠంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో పూజలు నిర్వహించి, అభిషేకం, మంత్రపుష్పం, మంగళహారతి కార్యక్రమాలతో నైవేద్యం సమర్పించారు.

# పల్లె, పట్టణాల్లో సంక్రాంతి సందడి

- నేడు సంక్రాంతి... రేపు కనుమ
- సంబురాలతో కళకళలాడుతున్న గ్రామాలు, నగరాలు
- రంగవల్లులతో కళకళలాడుతున్న ఇండ్లలోగిళ్లు
- హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసలు
- ప్రతి ఇంటా పిండి వంటల ఘుమఘుమలు



చేగుంట: కర్నాల్‌పల్లిలో పిండి వంటల్లో నిమగ్నమైన మహిళలు, చిన్నారులు



చిలిపిచెడ్: సోమక్కపేటలోని గంగారెద్దుల గూడానికి చెందిన గంగిరెద్దులతో విన్యాసాలు

మెదక్, (నమస్తే తెలంగాణ)/చేగుంట/చిలిపిచెడ్/రామాయంపేట రూరల్, జనవరి 13: అల్లుళ్లు, ఆడపడుచులు, బంధుమిత్రుల రాకలో కొంగొత్త సంక్రాంతి కళ సంతరించుకున్నది. ప్రతి ఇంటి ముంగిటా సప్తవర్ణశోభితమైన రంగవల్లులు భోగి పండుగకు ఘనంగా స్వాగతం పలికాయి. కొక్కొరకో అంటూ తొలి కోడి కూయగానే నువ్వా.. నేనా అన్న చందంగా పోటీ పడి భోగి మంటలు వెలిగించారు. సూర్యోదయానికి ముందే మహిళలు ఇండ్ల ముందు కల్లాపి చల్లి ముత్యాల ముగ్గులు వేసి రంగులద్దారు. రంగవల్లుల మధ్య గోవు పేడతో చేసిన గొబ్బెమ్మలు ఉంచి పుష్పాలు, నేరేడు పండ్లు, అష్ట ధాన్యాలతో అలంకరించారు. అంతలోనే అమ్మగారికి దండం పెట్టు.. అయ్యగారికి సలాం కొట్టు.. అటూ సన్నాయిల చప్పుళ్లకు డూడూ బసవన్నలు ఆటలు ఆడుతూ గంగిరెద్దుల వాళ్లు పాటలు పాడుతూ సంక్రాంతి శోభను మరింత పెంచారు. అనంతరం హరిదాసులు కీర్తనలు పాడుతూ కొత్త కళను అద్దారు. ఉద్యోగాలు, వ్యాపారాల కోసం నగరాలకు వెళ్లి స్థిరపడిన వారంతా పండుగను ఆనందంగా జరుపుకోవడం కోసం స్వగ్రామాలకు చేరుకోవడంతో సంక్రాంతికే సందడి వచ్చినట్లైంది.

### ఇంటింటా ఘుమఘుమలు

పల్లె, పట్టణం అనే తేడా లేకుండా వీధుల్లో పిండి వంటలు ఘుమఘుమలు వెదజల్లుతున్నాయి. సంక్రాంతి అనగానే ముందుగా గుర్తుకొచ్చేవి అరిసెలు, సకినాలు. బెల్లంతో తయారు చేసే అరిసెలు ఆరోగ్యానికి మంచివి. కొత్త బియ్యం, పిండి, నూనె, బెల్లం, నువ్వులతో అరిసెలు తయారు చేస్తారు. రకరకాల పిండివంటలు సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో వస్త్ర, కిరాణా దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. తెలుగు వారికి పెద్ద పండుగ కావడంతో ఆడపడుచులు, అల్లుళ్లకు కొత్త



చేగుంటలో రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

దుస్తులు పెట్టి సత్కరించారు. జిల్లాలో సంక్రాంతి నేపథ్యంలో మిఠాయిల తయారీ, విక్రయాలు భారీగా పెరిగాయి. నోముల కోసం నువ్వుల లడ్డూలను తయారు చేశారు.

### ఆకట్టుకుంటున్న పతంగులు

సంక్రాంతి పండుగ వేళ చిన్నారులు ఎగురవేసే పతంగులు అనేక వెరైటీలతో మార్కెట్‌లో వెలిశాయి. సీతాకోక చిలుక, డ్రాగన్, తేలు, పాము, పక్షి రూపంలో ఉన్న పతంగులను చిన్నారులు ఇష్టపడుతున్నారు. పతంగులు ఎగరవేస్తూ ఉత్సాహంగా చిన్నారులు, పెద్దలు పండుగ జరుపుకొంటున్నారు.



పతంగులు ఎగురవేస్తున్న యువత

# యాసంగిలో జోరుగా వరి సాగు



ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు



తుకాలు తీస్తున్న మహిళా కూలీలు



రామాయంపేట వరినాట్లు వేస్తున్న మహిళా కూలీలు

## సాగుకు సిద్ధమైన పొలాలు

రామాయంపేట, జనవరి 13: రామాయంపేట మండల వ్యాప్తంగా యాసంగిలో వరి సాగు జోరందుకున్నది. వారం రోజులుగా రైతాంగం నాట్లలో బిజీబిజీగా గడుపుతున్నారు. మండలంలో మొత్తం భూవిస్తీర్ణం 18,500 ఎకరాలు ఉంది. వానకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు యాసంగిలోనూ హుషారుగా నాట్లు వేస్తున్నారు. బావుల వద్ద వేసుకున్న తూకాలతో నాటుకు సిద్ధమయ్యారు. మండలంలోని లక్ష్మాపూర్, అక్కన్నపేట, డి.ధర్మారం, కోనాపూర్, కాట్రియాల, రామాయంపేట పరిసరాల్లో రైతులు పొలాలను సిద్ధం చేశారు.



ఎరువు చల్లుతున్న రైతు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



బాధితురాలికి చెక్కు అందజేస్తున్న దయాకర్

నిజాంపేట, జనవరి 13: మండలంలోని వెంకటాపూర్(కె) గ్రామానికి చెందిన లలితకు రూ.53 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. చెక్కును బీఆర్ఎస్ నాయకుడు దయాకర్ బాధితురాలుకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అక్కల దుబ్బరాజు, మహిపాల్, మల్లేశం, సుధాకర్, ఇంద్రసేనా, బాలయ్య తదితరులు ఉన్నారు. బచ్చురాజ్‌పల్లి చెందిన కొమ్ము ప్రవీణ్‌కు రూ.10500 సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుడికి అందజేశారు.

## ఏడాది పూర్తయినా పనులు ప్రారంభించరా?

### బీఆర్ఎస్ హయాంలో నస్కల్ రోడ్డుకు రూ.24 కోట్లు మంజూరు

నిజాంపేట, జనవరి 13: ఏడాది పాలన పూర్తయినా కాంగ్రెస్ ప్రభుత్వం నస్కల్ రోడ్డు పనులను ఇంతవరకు ప్రారంభించలేదని బీఆర్ఎస్ నాయకుడు, నందిగామ మాజీ సర్పంచ్ సంగుస్వామి అన్నారు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిజాంపేట ప్రధాన రోడ్డుపై రిలే నిరాహార దీక్షలను నస్కల్ గ్రామస్తులు చేపట్టారు. సోమవారం బీఆర్ఎస్ మండల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సంగుస్వామి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నస్కల్ రోడ్డు పనులకు మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రూ.24 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతోనే కల్వర్టు నిర్మాణాలు, కంకర వేశామని గుర్తు చేశారు. నాలుగు గ్రామాల ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.



నస్కల్ గ్రామస్తులకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుల

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మావురం రాజు, రవీందర్, నరేందర్‌నాయక్, రాములు, నాగరాజు, ఎల్లం, మల్లేశం, నస్కల్ గ్రామస్తులు సంజీవ్, దుర్గయ్య, నరేశ్‌గౌడ్ ఉన్నారు.

## నేటి నుంచి నీలాద్రిగుట్ట జాతర

రామాయంపేట, జనవరి 13: రామాయంపేట, నిజాంపేట రెండు మండలాల సరిహద్దులో ఉన్న నీలాద్రి గుట్ట జాతర సంక్రాంతి సందర్భంగా14, 15వ తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు గుట్టపైనున్న సీతారాములు, హనుమాన్ విగ్రహాలను ముస్తాబు చేశారు.

## నేటి నుంచి రామప్ప జాతర

తూప్రాన్, జనవరి 13: మండలంలోని ఇస్లాంపూర్ శివారులో వెలిసిన స్వయంభు రామ లింగేశ్వర స్వామి (రామప్ప గుట్ట) దేవస్థానం ఉత్సవాలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నుంచి మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి.

## ఏడుపాయల్లో ఘనంగా పల్లకీ సేవ



ఏడుపాయల్లో పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

పాపన్నపేట, జనవరి 13: పౌర్ణమిని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల్లో వనదుర్గా భవానీ మాతకు సోమవారం ఘనంగా పల్లకీ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారి నామస్మరణతో భక్తులు బాజాభజంత్రీలతో ఊరేగింపుగా ఆలయ మంటపం నుంచి రాజగోపురం శివాలయం ముందు నుంచి ఆలయం వరకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్యాశ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసశర్మ, యాదగిరి, రవి, మహేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీ ప్రారంభం



వాలీబాల్ టోర్నీని ప్రారంభిస్తున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

రేగోడ్, జనవరి 13: స్మారక వాలీబాల్ టోర్నీని లింగంపల్లిలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సోమవారం ప్రారంభించారు. ఆ గ్రామానికి చెందిన దివంగత మాజీ సర్పంచ్ బగిలి హన్మప్ప స్మారకార్థం ఈ టోర్నీనిఆయన కుమారుడు శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు. డీఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీరక దృఢత్వం చేకూరుతుందన్నారు. టోర్నీలో 26 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


### ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు



మెదక్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని ఉద్యోగులందరికీ, ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగులు ప్రసాదించాలి. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారాలి. సుఖశాంతుల మధ్య పండుగ జరుపుకోవాలి.

**- దొంత నరేందర్, టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు**

## వైభవంగా రంగనాథ స్వామి కల్యాణం



మెదక్ మున్సిపాలిటీ: గోదా రంగనాథ స్వామి కల్యోణోత్సవం



చేగుంట వేంకటేశ్వరాలయంలో..

మెదక్ మున్సిపాలిటీ/ చేగుంట/ నిజాంపేట, జనవరి 13: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మెదక్‌లోని కోదండ రామాలయంలో గోదా రంగనాథ స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. చేగుంటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని ధర్మకర్త బచ్చుసుదర్శన్ కుటుంబ సభ్యులు జరిపించారు. నిజాంపేట మండలం చల్మెడలోని తిరుమలనాథ స్వామి ఆలయంలో గోదా రంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.ఈ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నిందితులకు రిమాండ్

కొల్చారం, జనవరి 13: కొల్చారంలోని ఎల్లమ్మ గుడిలో చోరీకి పాల్పడి అమ్మవారి ముక్కు పుడక, హుండీని దోచుకెళ్లిన నిందితులను ఎస్ఐ మహమ్మద్ గౌస్ సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. ఈనెల 10న కొల్చారంలోని ఎల్లమ్మ గుడిలోకి ఇద్దరు చొరబడి తలుపులు పగులగొట్టి అమ్మవారి ముక్కుపుడక, హుండీని దోచుకెళ్లారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఆధారాలు సేకరించారు. దర్యాప్తు ముమ్మరం చేసి రెండు రోజుల్లో పట్టుకున్నారు. వారు మెదక్‌కు చెందిన దూదేకుల అప్సర్, గోవిందుగారి ప్రవీణ్ అని గుర్తించారు. వారి వద్ద నుంచి అమ్మవారి ముక్కుపుడక, నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### కారు ఢీ కొని వ్యక్తి మృతి



కౌడిపల్లి, జనవరి 13: కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కౌడి పల్లిలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం జరిగింది. ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం.. మెదక్‌లోని గొల్కొండ కాలనీకి చెందిన కాసాపురం బొందయ్య (50) కంచాన్‌పల్లిలో భజన చేయడానికి స్కూటీపై వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న సైకిల్‌ను తప్పించబోయి జారిపడ్డాడు. వెనుకాల నుంచి వస్తున్న కారు ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే బొందయ్యను నర్సాపూర్ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**



మెదక్, జనవరి 13 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. గాలిపటాలు ఎగరేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు



నర్సాపూర్, జనవరి 13: నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి. ఈ పండుగ భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలి. రైతులంతా పాడిపంటలతో, సుఖసంతోషాలతో జీవించాలి.

**- సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే, నర్సాపూర్**



## మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**-అదనపు కలెక్టర్ నగేశ్**

మెదక్, జనవరి 13(నమస్తే తెలంగాణ): మహా శివుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు, ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని అదనపు కలెక్టర్ నగేశ్ ఆకాంక్షించారు. సోమవారం మెదక్ మండలం ముత్తాయికోట శివాలయాన్ని దర్శించుకున్నారు. శివలింగానికి అభిషేకం



భక్తులను ఆశీర్వదిస్తున్న మాధవానంద సరస్వతి

చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

**- రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి**

నర్సాపూర్, జనవరి 13: ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి సూచించారు. సోమవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న కేతకీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి జాతరను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో క్రమం తప్పకుండా దేవాతామూర్తులకు జాతరలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ భక్తి మార్గాన్ని ఎంచుకుని భగవంతుడిని ఆరాధించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ



పెద్దశంకరంపేట: పతంగుల మాంజాలను పరిశీలిస్తున్న ఎస్ఐ శంకర్, సిబ్బంది


దాత మల్లేశ్‌గౌడ్, ప్రధాన అర్చకులు హరిప్రసాద్ శర్మ, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, శివంపేట్ జడ్పీటీసీ పబ్బ మహేశ్ పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే కేసులు

రామాయంపేట, జనవరి 13: రామాయంపేటలోని పతంగుల దుకాణాల్లో చైనా మాంజా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని అటవీ శాఖ అధికారి విద్యాసాగర్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని దుకాణాలను తనిఖీ చేశారు. చైనా మాంజాతో మనుషులకు, పక్షులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. పతంగులను ఎగిరేసే చిన్నారులు జాగ్రత్తలు వహించాలన్నారు.

**చైనా మాంజా అమ్మితే క్రిమినల్ చర్యలు**

పెద్దశంకరంపేట, జనవరి 13: ఎక్కడైనా చైనా మాంజా అమ్మితే క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్ఐ శంకర్ అన్నారు. సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దశంకరంపేటలోని పతంగుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. చైనా మాంజా, నైలాన్ మాంజా అమ్మకాలను పరిశీలించారు.



## కుట్టుమిషన్ అందజేత



చిన్నశంకరంపేట, జనవరి 13: సీబీటీహెచ్ ఫౌండేషన్ సౌజన్యంతో సానీక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖాజాపూర్ గిరిజన తండాకు చెందిన ధరావత్ మౌనికకు సోమవారం కుట్టు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**పాస్‌పోర్ట్ పోయినది**

MOHAMMED FAREED AHMED, S/o. Sadiq Mohammed, (Vi, Mdl.) చిన్నకోడూర్, జిల్లా: సిద్దిపేట అను నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ నెం: K4742737 గలది మా ఇంటి దగ్గర ఇళ్లు సర్దుతున్న సమయంలో పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు: 9885549022

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.